వ్యవసాయ బావుల కాపర్ వైరుల చోరి

హసన్ పర్తి అక్టోబర్30 (వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో కాపర్ వైర్ దొంగలు రెచ్చిపోయారు. మండల కేంద్రం నుండి జయగిరికి వెళ్ళే రహదారిలో చింతగట్టు, హసన్ పర్తి శివారును ఆనుకొని ఉన్న ఏడు వ్యవసాయ బావి, బోర్ ల మోటార్ల వైర్లు శుక్రవారం చోరీకి గురయ్యాయి. ప్రధాన రహదారి పక్కనే ఉండే వ్యవసాయ భూములే టార్గెట్ గా కాపర్ వైర్ లు దొంగిలిస్తున్నారు. విద్యుత్తు స్టాటర్ బాక్స్ నుండి మోటార్ వరకు ఉండే వైర్లను కత్తిరించి ఎత్తుకుపోయారు. ఈ క్రమంలో మోటార్ లోకి వెళ్లే వైర్లు నూలు లాగా మారి బోరుబావిలో పడిపోతున్నాయి. రైతులు మళ్లీ మోటర్ ను పైకి లాగి కేబుల్ జాయింట్ చేసి తిరిగి అమరాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. వైరులోని కాపర్ కోసమే ఇదంతా చేసి ఉంటారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలు ఈ విధంగా స్వైరవిహారం చేస్తుండడంతో.. రాత్రి వేళలో పొలాల వద్దకు వెళ్లాలంటేనే భయమేస్తుందని రైతులు వాపోయారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

తొర్రూరు అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి):
భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెూత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్ లు అన్నారు. ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు దేశ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి దోహద పడ్డాయని పేర్కొన్నారు పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొమ్మనబోయిన వెంకన్న యాదవ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు వెలుగు మహేశ్వరి,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంగళపెల్లి స్వామి ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ దేవేందర్,పట్టణ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్, మంగళపల్లి సోమయ్య,మండల,పట్టణ ఉపాధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్,కర్ర అశోక్ రెడ్డి,మండల కార్యదర్శి జాటోత్ సురేష్ నాయక్,పట్టణ కార్యదర్శి నడిగడ్డ మధు,కాంగ్రెస్ నాయకులు గుండాల నరసయ్య, మంగళపల్లి డాక్టర్ యాకయ్య,ముద్దం మహబూబ్ రెడ్డి, నల్లపు రాజు,పట్టణ సభ్యులు సిరికొండ భవాని,గుండాల రేణుక,మాజీ సర్పంచ్ యాకయ్య, భూతం భరత్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.
డఫోడిల్స్ హైస్కూల్లో డెమోక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు.
నర్సంపేట వుదయం ప్రతినిధి అక్టోబర్ 31.

విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలు, వ్యక్తిగత భద్రత, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో డెమోక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (డీహెచ్ఆర్సీ) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని డాఫోడిల్స్ హైస్కూల్ ఆడిటోరియంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు సూచన మేరకు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సదస్సులో మండల న్యాయ సేవాధికార సంస్థకు చెందిన లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అడ్వకేట్ డి. సాంబయ్య, లోక్ అదాలత్ సభ్యురాలు అడ్వకేట్ టి. సునీత, ప్యానల్ అడ్వకేట్ ఎన్. రమేష్, అడ్వకేట్ ఎ. సుధీర్ పాల్గొని విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయ నిపుణులు మాట్లాడుతూ బాలలపై జరిగే వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, హక్కులు, బాధ్యతలు, వ్యక్తిగత భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, ఏదైనా సమస్య ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. డీహెచ్ఆర్సీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, చట్టాలపై అవగాహన ఉండటం ఎంతో అవసరమన్నారు. నేటి బాలలే రేపటి బాధ్యతాయుతమైన పౌరులని, బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇలాంటి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తూ విద్యార్థుల్లో న్యాయ వ్యవస్థపై అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. డాఫోడిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ పిల్లలకి చట్టాలపై అవగాహన చిన్న వయసు నుండే తెలియజేయడం వల్ల సమాజానికి ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్ఆర్సీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు భేతి భాస్కర్, జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, చెన్నారావుపేట మండల చైర్మన్ బర్ల యాకయ్య, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, పట్టణ యువజన చైర్మన్ గోపగాని నాగరాజు, కమిటీ సభ్యుడు వడిచర్ల రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల రక్షణే మన ప్రథమ కర్తవ్యం..

విద్యార్థులకు భద్రతా భరోసానిస్తున్న 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'
– పర్వతగిరిలో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు
– హాజరైన వరంగల్ జిల్లా పధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ

పర్వతగిరి , అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి): "పిల్లలు ఎలాంటి వేధింపులకు గురికాకుండా, భయంలేని సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి" అని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ వి.బి. నిర్మల గీతాంబ పిలుపునిచ్చారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన ప్రచారంలో భాగంగా.. వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ అధ్యక్షతన పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "సురక్షిత్ బచ్పన్ అభియాన్" కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), మోడల్ స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ మాట్లాడుతూ.. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, దాడులు, బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం ప్రతి విద్యార్థికి తన హక్కులపై అవగాహన కల్పించడం, బాలలపై జరిగే నేరాలను ముందుగానే గుర్తించడం, వాటిని నివారించడం అని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా పాఠశాల స్థాయిలో పిల్లలను రక్షించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం–2012 గురించి వివరిస్తూ, 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ చట్టం కల్పించే రక్షణలు, బాధితులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందే ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులనుఉపాధ్యాయులు నిశితంగా గమనిస్తూ, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని అందించాలని కోరారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మౌనంగా ఉండకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. బాలలపై నేరాలను అరికట్టడానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని,బాల్యవివాహాలు లేదా అసాధారణ విషయాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీమ్ ఎస్సై రామారావు విద్యార్థినులు, బాలికల భద్రత కోసం షీ టీమ్ అందిస్తున్న సేవలను వివరిస్తూ, ఈవ్‌టీజింగ్ లేదా వేధింపుల బారిన పడితే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపులు, అపరిచిత లింకులు, ఓటీపీ ఫ్రాడ్స్ పట్ల సోషల్ మీడియాను అత్యంత జాగ్రత్తగా ఉపయోగించాలని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ సభ్యులు ఆర్. సురేష్, పి. శ్రీనివాస రావు, ఆర్. రజినీ, అలాగే వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నారాయణఖేడ్‌లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం

– పట్లోల సంజీవ రెడ్డి స్వగృహంలో భారతదేశ ఉక్కు
– మహిళ స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

వుదయం మనూరు అక్టోబర్:31
సర్దార్ వల్లభయ్ పటేల్ జయంతి కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లి లో ఈరోజు సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన..ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ పాలనదేశ సమైక్యత కోసం అపారమైన కృషిచేసి సంగటితం చెసి 565 సంస్థానాలను భారత్లో విలీనం చేసి అఖండ భారతదేశాన్ని నిర్మించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి గారు అన్నారు. శనివారం ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే జూంతీ స్వగృహం లోని ఆయన నివాసంలో, దేశ ప్రజలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి గారు జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు వినోద్ పటేల్ ఆత్మ చేర్మెన్. దారం శంకర్ వైస్ చేర్మెన్ బాణపురం రాజు. సుబూర్.వివేకానంద. మురళి .కౌన్సిలర్లు. సర్పంచ్ లు హన్మంత్.నర్సింగ్. హన్మశీడ్లు.గోవిందా నాయక్.చందర్ నాయక్ .ముదిరాజ్ తాలూకా అధ్యక్షులు శంకర్. కిషన్ రాథోడ్ బేస్ జిల్లా నాయకులు రాజు. సంగప్ప. అంజిరెడ్డి.సాయిలు. శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

శ్రీ సహకార ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.....

హైకోర్టు న్యాయమూర్తి గడి ప్రవీణ్ కుమార్.....
పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వ్యవస్థాపక చైర్మన్ ప్రసన్నాంజనేయ శర్మ....

వుదయం న్యూస్ శివ్వంపేట అక్టోబర్ 31....
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పచ్చటి పకృతి చుట్టూరా ఎత్తైన కొండలు చక్కటి వాతావరణం పక్షుల పిచ్చపిచ్చలు తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారి ఆనుకొని స్వయంభుగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గడి ప్రవీణ్ కుమార్. జిల్లా జడ్జి నీలిమ. జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు లతో కలిసి శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయానికి విచ్చేశారు. విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయ వ్యవస్థాపకులు చైర్మన్ ఫౌండర్ ప్రసన్న ఆంజనేయ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఆలయ ఈఓ. ప్రధానార్చకులు శాస్త్ర దత్తాత్రేయ శర్మ. రాజా ప్రభు శర్మ. దేవిశ్రీ శర్మ. నాగరాజు శర్మ. తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పొలం......

గేదెలను మేపుతున్న రైతు ....

వుదయం న్యూస్ శివ్వంపేట అక్టోబర్ 31....మెదక్ జిల్లా శివ్వంపేట మండలానికి చెందిన రైతు వరి పొలం ఎండిపోగా గేదెలను మేపుతున్న దృశ్యం. మండలానికి చెందిన ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య మూడు ఎకరాల వరి పొలం ఎండిపోవడం జరిగింది. ఒక సైడు పకృతి పగ పడితే మరోపక్క కరెంటు కష్టాలు తెచ్చిపెట్టింది ఈ రెండిటికి తోడు రైతు పొలం ఎండిపోవడం జరిగింది. ఒక గుంట రెండు గుంటలు కాదు సుమారు మూడు ఎకరాల భూమి దీనికి లాగోడి ఎంత అయిందో ప్రతి రైతు అంచెనవేయగలుగుతాడు రైతు గోడను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని రక్షించే సైనికుడు ఎంత ముఖ్యమో. దేశానికి అన్నం పెట్టే రైతు అంతే ముఖ్యం. పగలనకారే ఎనక పురుగున కా ఆర్నిశలు కష్టపడి నోటికొస్తుందన్న సమయంలో కరెంటు సక్రమంగా లేకపోవడంతో మూడెకరాల భూమిలో వేసిన వారిపోలం ఎండిపోయిందని దీనికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి రైతును ఆదుకోగలరని ప్రభుత్వాన్ని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎల్ నినో సమయంలో పేదల పొట్ట కొట్టొద్దు – కొల్లాపూర్ చౌరస్తాలో ఉపాధిని తొలగించొద్దు : బీఎస్పీ

నాగర్ కర్నూల్, అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి) : నాగర్ కర్నూల్ పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తాలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదల ఉపాధిని తొలగించవద్దని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. పట్టణ సుందరీకరణ పేరుతో పేదల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.
కొల్లాపూర్ చౌరస్తాలో ఎస్పీ కార్యాలయం పక్క నుంచి చౌరస్తా వరకు దాదాపు 10 మంది నిరుపేదలు చిన్న చిన్న డబ్బాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, రోజుకు రూ. 200 నుంచి రూ. 300 సంపాదిస్తూ కుటుంబాలను పోషిస్తున్నారని, అంతేకాకుండా రోజూ రూ. 50 నుంచి రూ. 100 వరకు తైబజార్ రుసుము కూడా చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పట్టణాలకు వలస వస్తున్నారని, ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్న ప్రస్తుత తరుణంలో ఉన్న కొద్దిపాటి ఉపాధిని తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్త ఉపాధి కల్పించకపోయినా పర్వాలేదు కానీ ఉన్న ఉపాధిని తొలగించడం తగదన్నారు. నవంబర్ 3లోగా డబ్బాలు తొలగించాలని గడువు విధించడం పేదల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఉపాధి తొలగించవద్దని, పట్టణ అభివృద్ధితో పాటు పేదల ఉపాధికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి న్యాయం కోసం విన్నవిస్తామని, అవసరమైతే నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తాడూరు మండల అధ్యక్షుడు జన్ను ఆంజనేయులు, పద్మ, లావణ్య, బాలిశ్వరమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకోని అంబటిపల్లి పశువైద్యశాల

అచ్చంపేట అక్టోబర్ 31 (వుదయంప్రతినిధి)
అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం అంబటిపల్లి గ్రామంలోని శనివారం పశు వైద్యశాల తెరుచుకోకపోవడంతో పశు పోషకులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొన్నారు.
తెలంగాణ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ వైద్యశాలలో వెటర్నరీ డాక్టర్,సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, రోజూ ఇదే పరిస్థితి నెలకొందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు వ్యాధులు సోకినా, టీకాలు, కృత్రిమ గర్భధారణ సేవల కోసం వచ్చిన రైతులు గంటల తరబడి వేచి చూసి వెనుదిరుగుతున్నారు. లింగాల గ్రామానికి చెందిన శీను తన పెంపుడు కుక్కకు అనారోగ్యం కావడంతో మొదట లింగాల విటమిన్ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ డాక్టర్ లేడని అంబటిపల్లి డాక్టర్ ఇన్చార్జిగా ఉన్నాడని సిబ్బంది తెలపడంతో నేరుగా కుక్కలు తీసుకొని అంబటి పెల్లికి వెళ్ళగా పశు వైద్యశాలకు తాళం వేసి ఎవరు రాని విషయం తెలిసింది. చేసేది లేక తను లింగాలకు వెనుతిరిగి వచ్చానని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గమైన అచ్చంపేట పశువైద్యశాలకు వెళితే అక్కడ ఉన్న డాక్టర్లు స్థానికంగా ఉన్న పశు వైద్యశాలకే వెళ్లాలని అచ్చంపేటకు గాని బలుమూరుకు గాని రాకూడదని దురుసుగా ప్రవర్తించాలని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో పశు వైద్య శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ విషయమై పశు వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ ను సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్లో అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగంగా మారుతోందని, జిల్లా పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

దివ్యాంగ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపేలా పోటీలు!

విజేతలకు బహుమతుల ప్రదానం
కోహీర్, అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి):

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల కోసం మండల స్థాయి సీఎడబ్ల్యూఎస్ఎన్ క్రీడా పోటీలను శనివారం ఘనంగా నిర్వహించారు. కోహీర్ ఎంపీపీఎస్ బాలుర పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, సమానత్వ భావన, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులు తమ శారీరక సామర్థ్యాలకు అనుగుణంగా నిర్వహించిన వివిధ క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, తమలోని నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం ద్వారా వారు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవకాశం కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం

బిజేపీ టౌన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి) : భారత ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు బస్టాండ్ ఆవరణలో బీజేపీ టౌన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బార్డోలి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, దేశంలోని 560కి పైగా సంస్థానాలను భారత్ లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం తొలి ఉప ప్రధాని, హోం మంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. సర్దార్ పటేల్ ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా దేశ ఐక్యతను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేంద్రంగౌడ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, టౌన్ జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ట్రెజరర్ సుధాకర్, ఎస్సీ మోర్చా మాజీ టౌన్ అధ్యక్షుడు పస్తం బాబు, సీనియర్ నాయకులు భీమేష్, సుధాకర్, లక్ష్మయ్య, పరిశరాములు, బూత్ అధ్యక్షుడు విజయ్, మనవర్ధన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సమాన హక్కులను కలిగి ఉండాలి.

తెలకపల్లి అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి) ప్రజలంతా రాజ్యాంగం కల్పించిన హక్కులను సమానంగా కలిగి ఉండాలని సర్పంచ్ యాదవ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. తెలకపల్లి మండలం రామ్ రెడ్డిపల్లి లో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి జీవించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సమానంగా అనుభవిస్తూ అభివృద్ధి చెందాలని. ఆకాంక్షించారు. స్వేచ్ఛ సమానత్వం, వంటి హక్కులను రాజ్యాంగం ఈ దేశ పౌరులకు కల్పించిందని తెలిపారు. కుల వివక్షతను పార ద్రోలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మండల ప్రత్యేక అధికారి దేవ్ కుమార్

వుదయం ప్రతినిధి అక్టోబర్ 31 నిజాంపేట మండలం నగరం గ్రామంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా మండల ప్రత్యేక అధికారి దేవ్ కుమార్ ఎంపిడిఓ ముజాహిద్ గారితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ మరియు పనుల పురోగతి ,సిసి రోడ్డు పనులను పరిశీలించిన అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి కార్యక్రమంలో పాల్గొని ఏక్తా ప్రతిజ్ఞ ను చేయించడం జరిగింది అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రంను పరిశీలించుట జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ ముజాహిద్, గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ఉప సర్పంచ్ నాజం గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

అక్రమ నీటి వ్యాపారంపై రెవెన్యూ అధికారుల చర్యలు..

మూడు వాటర్ ట్యాంకర్ల సీజ్..

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 31)

తెల్లాపూర్ శివారు ప్రాంతాల్లో అక్రమ నీటి వ్యాపారం జోరుగా సాగుతోందని పేర్కొంటూ అక్టోబర్ 28, 2026న రామచంద్రపురం మండల డిప్యూటీ తహసీల్దార్ (డిప్యూటీ ఎమ్మార్వో)కు, అలాగే హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుపై స్పందించిన రామచంద్రపురం రెవెన్యూ అధికారులు అక్టోబర్ 31న తనిఖీలు నిర్వహించి మూడు వాటర్ ట్యాంకర్లను సీజ్ చేశారు. అధికారులు తీసుకున్న ఈ చర్యను స్వాగతిస్తున్నామని, అయితే కేవలం ట్యాంకర్లను సీజ్ చేయడంతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. తెల్లాపూర్ శివారు ప్రాంతాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన నీటి బోర్లు, పెద్దపెద్ద గుంతలు తవ్వి వాటిలో ప్లాస్టిక్ షీట్లు ఏర్పాటు చేసి నీటిని నిల్వ ఉంచి ట్యాంకర్ల ద్వారా విక్రయిస్తున్న వ్యాపారులపై కూడా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

32 ఏళ్ల పాటు సహకార శాఖలో విశిష్ట సేవలందించిన ఏ. ఆంజనేయులు

పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సత్కరించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి వుదయం : సహకార శాఖలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ గత 32 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించిన ఏ. ఆంజనేయులు పదవీ విరమణ కార్యక్రమం శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఏ. ఆంజనేయులును శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగిగా 32 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, శాఖకు సేవలందించిన ఆంజనేయులు సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని అన్నారు. భవిష్యత్తులో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

32 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో సహచర ఉద్యోగులతో ఏర్పరచుకున్న అనుబంధాలు, అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి రవి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, సహకార శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మునగాల సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన పందిరి నాగిరెడ్డి

కోదాడ అక్టోబర్ 31(వుదయం) ఇటీవల మునగాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన కె. ప్రతాప లింగంను శనివారం సీఐ కార్యాలయంలో కోదాడ ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్.ఎస్. రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా 2027లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుతూ కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు సరికొండ నాగరాజు పాల్గొన్నారు.

రామానుజన్ గణిత అకాడమీలో సత్తా చాటిన జయ విద్యార్థులు

కోదాడ అక్టోబర్ 31(వుదయం)

రామానుజన్ గణిత అకాడమీ, రామచంద్రాపురం ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలంపియాడ్--2026లో జయ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు రెండో దశకు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. వీరిలో 5వ తరగతి నుంచి ఇద్దరు, 6వ తరగతి నుంచి ఒకరు, 7వ తరగతి నుంచి ఇద్దరు, 8వ తరగతి నుంచి ఇద్దరు, 9వ తరగతి నుంచి ఐదుగురు, 10వ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు.

విద్యార్థుల విజయంపై కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జిల్లా పద్మ, డింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, రఘు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసిస్తూ, సహకరించిన తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి : జడ్జి నసీం సుల్తానా



నాగర్ కర్నూల్, అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి) : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోక్సో కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి శ్రీమతి నసీం సుల్తానా మాట్లాడుతూ.. పిల్లల రక్షణ, హక్కులు, భద్రత కోసం ఉద్దేశించిన కార్యక్రమమే సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ అన్నారు. చిన్నారులపై జరిగే లైంగిక దాడులు, వేధింపులను అడ్డుకునేందుకు ఏర్పాటైన పోక్సో చట్టంపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

పోక్సో చట్టం దేశంలో అమలులో ఉన్న అత్యంత శక్తివంతమైన చట్టమని, కేసు నమోదైతే జైలు జీవితం తప్పదని, దీంతో కుటుంబ సభ్యులు మానసికంగా కుంగిపోతారని తెలిపారు. విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. బాలలందరూ సురక్షిత బాల్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాలల రక్షణ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నిహారిక, ప్రభుత్వ న్యాయవాది శ్రీరామ్ ఆర్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం.. ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య!

ఇద్దరు చిన్నారులు, తల్లి మృతి.. చింతకుంటలో విషాద ఛాయలు

ధారూర్ మండలం చింతకుంట గ్రామంలో హృదయ విదారక ఘటన

వికారాబాద్ అక్టోబర్ 31 (వుదయం బ్యూరో)

వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం చింతకుంట గ్రామంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. వాసవి అనే మహిళ తన ఇద్దరు పిల్లలను ఉరివేసి చంపిన అనంతరం, తాను కూడా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వాసవి గత రెండు నెలలుగా వికారాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె చిన్న కుమారుడు అదే పాఠశాలలో చదువుతుండగా, మరో కుమారుడు పట్టణంలోని వేరే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నట్లు సమాచారం. వాసవి భర్త తాండూరు పట్టణంలోని ఓ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడికానున్నాయి.

అన్ని రంగాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కారాదు

వ్యాపారం ద్వారా డబ్బు సంపాదించడం నేర్పించాలి

-గీతాంజలి స్కూల్ ప్రిన్సిపల్ రిన్సీ జార్జ్

నాగర్ కర్నూల్ అక్టోబర్ 31 (వుదయం బ్యూరో)

జిల్లా కేంద్రంలోని గీతాంజలి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో శనివారం వంట రుచుల కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆహార తయారీ, వడ్డింపు, పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు, పరిశుభ్రత గురించి తెలుసుకున్నరని ప్రిన్సిపల్ అన్నారు. అలాగే డబ్బు సంపాదించడం, పొదుపు చేయడం, డబ్బు విలువను గుర్తించడం, కస్టమర్లతో మర్యాదగా మాట్లాడటం, కమ్యూనికేషన్, వ్యాపార నైపుణ్యాలను విద్యార్థులు అవగాహన చేసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు పుస్తకాలకి పరిమితం కాకుండా అన్ని రంగాలపై అవగాహన కలిగి మంచి నైపుణ్యం కలిగి ఉండాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ రిన్సీ జార్జ్ తెలిపారు. విద్యార్థులు వంటకాలు ఏసి తోటి విద్యార్థులకు విక్రయించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాల డైరెక్టర్ మురళి, కరస్పాండెంట్ సి. నరేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొనస్తూ, ప్రజల గొంతుకగా నిలిచే ఓ జర్నలిస్టు నేడు ప్రాణాపాయ స్థితిలో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయనకు కిడ్నీ వ ా రి ్ ఎ డ అవసరమైంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండాల్సిన ఆయన అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. ఇప్పటికే వైద్య చికిత్స కోసం సుమారు రూ.3 లక్షలు ఖర్చు కాగా, కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు మరో రూ.20 ల క ్ ్ల ల ు అవసరమవుతున్నాయని వైద్యులు సూచించినట్లు సమాచారం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కలం కదిపిన జర్నలిస్టుకు నేడు సమాజం అండగా నిలవాల్సిన సమయం ఆన న్న వ ై ె ం ది. దాతలు, జర్నలిస్ట సంఘాలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమకు తోచిన ఆర్థిక సహాయం అందించి ఆయనకు పునర్జన్మ ప్రసాదించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

కేసీఆర్ నగర్ ఫేజ్-2లో ఇంటి పన్ను వసూళ్లకు ప్రత్యేక క్యాంపులు..

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 31)

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్-2లో గత సంవత్సరం నుంచి ఇంటి పన్ను చెల్లించని వారికి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ఫేజ్-2లోనే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నును వెంటనే చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పన్ను చెల్లించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలను అరికట్టాలని తహసీల్దార్‌కు వినతి

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 31)

తెల్లాపూర్ డివిజన్ పరిధిలో అక్రమంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని విక్రయిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

అనుమతులు లేకుండా నీటి వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి, అక్రమ నీటి విక్రయాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సీపీ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఎవరీబా గ్రూప్ సభ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఎల్ క్రీడా పోటీల్లో కోదాడ నారాయణ విద్యార్థుల విజయకేతనం

కోదాడ అక్టోబర్ 31(వుదయం)

సూర్యాపేటలోని ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ మైదానంలో శనివారం నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్) క్రీడా పోటీల్లో కోదాడ పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు. బాలుర కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానం సాధించగా, బాలురు, బాలికల చెస్ పోటీల్లోనూ ప్రథమ బహుమతులు కైవసం చేసుకున్నారు. బాలుర కోకో పోటీల్లో తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల ఏ జి ఎం రమేష్ రెడ్డి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు డీజీఎం రమణారెడ్డి, ఎంఈఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిత ,ఏవో వీరారెడ్డి, సెగ్మెంట్ హెడ్స్ రమణయ్య, సలీమా ,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి
సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ

మెదక్,వుదయం,నవంబర్, 01: (చిలిపిచెడ్ మండల్ ప్రతినిధి): ఆశా వర్కర్లకు ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వారికి నెలకు రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం, జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.శనివారం మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన ఆశా యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.గత 20 ఏళ్లుగా ఆశా వర్కర్లు పారితోషికం పేరుతో తీవ్ర శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడంతో సమ్మెకు వెళ్లాలని రాష్ట్ర ఆశా వర్కర్ల యూనియన్, కార్మిక సంఘాలు నిర్ణయించాయని తెలిపారు.సమ్మెకు ముందు చేపట్టనున్న కార్యాచరణలో భాగంగా నవంబర్ 3న మెడికల్ ఆఫీసర్లకు, నవంబర్ 10న ఎమ్మెల్యేలకు సమ్మె నోటీసులు అందజేయాలని, నవంబర్ 16న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించాలని, నవంబర్ 20న మంత్రులకు వినతిపత్రాలు సమర్పించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు వెల్లడించారు.ఆశా వర్కర్ల సమస్యల సాధన కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే నిరవధిక సమ్మెలో జిల్ల?

క్విజ్ పోటీలో యెన్నమ్స్ నర్సింగ్ విద్యార్థుల ప్రతిభ

వెల్దండ అక్టోబర్ 31 (వు దయం) క్విజ్ పోటీల్లో యెన్నమ్స్ నర్సింగ్ విద్యార్థుల విజయం
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన ఇన్ఫెక్షన్ కంట్రోల్ అండ్ సేఫ్టీ మెజర్స్ వర్క్‌షాప్‌లో వెల్దండ యెన్నమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనవరిచారు.ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నిషిత, వైష్ణవి, శరణ్య, తేజస్విని, శైలు లకు నిర్వాహకులు విజేతలకు ప్రశంసాపత్రాలు, ట్రోఫీ అందజేశారు.
ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ వై. హరికాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్. ప్రియాంక, అధ్యాపకులు నేహా బేగం, జె. లక్ష్మి మరియు మేనేజర్ రాజు పాల్గొని విజేతలను అభినందించారు.

ఘనంగా సర్దార్ పటేల్ జయంతి వేడుకలు

నారాయణపేట టౌన్ అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి)నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ అధ్యక్షత వహించారు. ముందు గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఉక్కు మనిషి దేశంలోని సంస్థానాలను విలీనం చేసి భారతదేశ సమగ్రతకు పాటుపడిన మహనీయుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం విద్యార్థులందరూ జాతీయ సమైక్యత ను కాపాడుతూ, ఐక్యతతో ముందుకు సాగాలనీ సూచించారు. నేడు దేశ మంతా రాష్ట్రీయ ఏకతా దివస్ గా జరుపుకుంటు న్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ ప్రతాప్ నిర్మల శశిరేఖ శ్రీదేవి విద్యార్థులు, పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం.. ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

బోరు, బావుల్లో నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలి

ధరూర్, అక్టోబర్ 31వుదయం కరస్పాండెంట్
ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిన నేపథ్యంలో రబీ సీజన్‌లో రైతులు నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ అర్చన సూచించారు.
ధరూర్ మండలం నీలహళ్లి గ్రామంలో శనివారం ఖేత్ బచావో, డిజిటల్ వ్యవసాయ విస్తరణ సాంకేతికతలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, కూరగాయల సాగు చేపట్టాలని సూచించారు. వరి కోత అనంతరం భూమిలో మిగిలి ఉన్న తేమను వినియోగించుకొని మినుము, ఉలవ పంటలు సాగు చేయాలన్నారు. పంటల వైవిధ్యీకరణతో పాటు తక్కువ కాలపరిమితి కలిగిన పప్పుధాన్యాల సాగు ద్వారా మిగులు తేమను సద్వినియోగం చేసుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా ఆత్మ ప్రతినిధి రంగారెడ్డి బయోచార్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు, నేల సారవంతాన్ని పెంచడంలో పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట రాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకం కింద ఏర్పాటు చేసిన బోరుబావుల రీఛార్జ్ బండ్లను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవడంతో పాటు నీటి సంరక్షణ సాధ్యమవుతుందన్నారు.
అనంతరం డిజిటల్ వ్యవసాయ విస్తరణ సాంకేతికతల వినియోగంపై రైతులతో చర్చించారు. మొత్తం 40 మంది రైతుల నుంచి వాట్సాప్, యూట్యూబ్, టెలివిజన్ వ్యవసాయ కార్యక్రమాల ద్వారా వ్యవసాయ సమాచారాన్ని ఏ విధంగా సేకరిస్తున్నారనే వివరాలను తెలుసుకున్నారు.
ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలను రైతులు తప్పనిసరిగా పాటించాలని, వాతావరణ అంచనాలు, వ్యవసాయ సలహాలకు అనుగుణంగా పంటల యాజమాన్య పద్ధతులు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.

అంత్యక్రియలకు బీవీజీ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన డా. సంపత్ కుమార్

తాండూర్, అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి): కోనాపూర్ గ్రామానికి చెందిన కోటం బాలు గౌడ్ (బాబాయ్), కోటం పరమేశ్వర్ గౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బీవీజీ ఫౌండేషన్ అధినేత డా. సంపత్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ సందర్భంగా కష్టకాలంలో కుటుంబం ఒంటరిగా లేదని, అన్ని విధాలా అండగా ఉంటామని డా. సంపత్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్, జయశంకర్ గౌడ్, మహేష్ గౌడ్, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రంగంపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

వెల్దండ అక్టోబర్ 31 (వు దయం) ఉక్కు మహిళ భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భూపతి రెడ్డి, డిసిసి కార్యదర్శి మోతిలాల్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు పుల్లయ్య, పురుషోత్తం చారి, మల్లేష్ ముదిరాజ్, తిరుపతి రెడ్డి, వెంకటయ్య ముదిరాజ్, హమీద్, ఈదుల పెల్లి శ్రీనివాస్, నిరంజన్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి

మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ నివాళులు

జోగిపేట్ వుదయం । శనివారం:
జోగిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 42వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, చిట్టిబాబు తదితరులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
దేశ అభివృద్ధి కోసం, ప్రజాసేవ కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లోళ్ల శ్రీనివాస్, రామకృష్ణ, రాజశేఖర్, అరుణ్ కుమార్, ఆల్లె శ్రీకాంత్, ఇట్ల లక్ష్మణ్, పైతల దుర్గేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో నలభై సంవత్సరాల సుదీర్ఘ సేవ

చేర్యాల:కొమురవెల్లి.31 (వుదయం)
కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో గత నాలభై సంవత్సరాలుగా పరిచారకుడిగా విశేష సేవలందించిన ముస్త్యాల బిక్షపతి ఈరోజు పదవీ విరమణ చేసిన సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు మల్లన్న దేవస్థానంలో అంకితభావంతో నిబద్ధతతో సేవలందించిన బిక్షపతి సేవలు ప్రశంసనీయమని దేవస్థానం అభివృద్ధి నిత్య కైంకర్యాల నిర్వహణలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమనీబిక్షపతి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాసులు సూపరింటెండెంట్ నీల చంద్రశేఖర్ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున అర్చక బృందం వేద పాఠశాల విద్యార్థులు పలువురు దేవస్థాన సిబ్బంది పాల్గొని ముస్త్యాల సత్తెమ్మ బిక్షపతి లకు
ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.

పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో ఘనంగా మాక్ అసెంబ్లీ

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం

నర్సాపూర్ వుదయం, నవంబర్, 01 (చిలిపిచెడ్ మండల్ ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో శనివారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్, ముఖ్యమంత్రి, వివిధ శాఖల మంత్రులు, అధికార పక్షం, ప్రతిపక్ష ఎమ్మెల్యేల పాత్రలు పోషిస్తూ శాసనసభ సమావేశాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.ప్రశ్నోత్తరాల సమయంలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, పాఠశాల సమస్యలు తదితర అంశాలపై విద్యార్థులు ప్రశ్నలు సంధించగా, మంత్రుల పాత్రలు పోషించిన విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ప్రక్రియ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరుపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం, సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు శాసనసభ విధివిధానాలు, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సామ్య పర్యవేక్షణలో సోషల్ ఉపాధ్యాయురాలు ఎన్. సుచరిత, ఫిజికల్ డైరెక్టర్ బి. శ్రీకాంత్ గౌడ్ మార్గదర్శకత్వంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. అధికారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచన



కంది వుదయం
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులను కోరారు. కంది మండల కేంద్రంలో పీఏసీఎస్ (రాజు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో రైతులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని, ఎలాంటి దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని సూచించారు. ప్రతి క్వింటాల్ ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను తప్పనిసరిగా అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను సైతం వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ ఏడాది రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, పంట రుణాలు, ఎరువుల కొరత వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉంచాలని, ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైతు బీమా పరిహారాన్ని అర్హులైన రైతులందరికీ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని, అన్నదాతకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చూడాలని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణ గౌడ్, ఖాజా ఖాన్, మోహన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, నందకిశోర్, సాయి గౌడ్, ఆనంద్ రావు, దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పటేల్ జయంతి స్ఫూర్తితో జాతీయ ఐక్యతకు పరుగులు

మెదక్‌లో ఘనంగా రన్ ఫర్ యూనిటీ.. దేశ సమగ్రత పరిరక్షణకు ప్రతి పౌరుడి కృషి అవసరం
వుదయం, నవంబర్ 01: (చిలిపిచెడ్ మండల ప్రతినిధి): దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా శనివారం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వయంగా రన్‌లో పాల్గొన్నారు. బోధన్ చౌరస్తా నుంచి రాందాస్ చౌరస్తా వరకు రన్ కొనసాగింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లో జన్మించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా దేశానికి విశేషసేవలందించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి జాతీయ సమైక్యతకు బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. పటేల్ దూరదృష్టి, దృఢసంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు.భాషమతం,ప్రాంతాలకుఅతీతంగాభారతీయులమనే భావనతో ప్రతి ఒక్కరూఐకమత్యంగామెలగాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సోదరభావాన్నిఅలవర్చుకునిదేశాభివృద్ధిలోభాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రంగనాథ్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్సైలు, అగ్నివీర్ అభ్యర్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

మరికల్ అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ యువజన సంఘం సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనంగా నివాళులు అర్పించారు ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు యువజన సంఘం నాయకుడు రాజశేఖర్ ఈ సమావేశంలో మాట్లాడుతూ భారతదేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎన్నో సేవలు చేసిందని మరియు సర్దార్ పటేల్ హోం మంత్రి ఉన్నప్పుడు నవాబులని గడగడలాడించిన ఉక్కుమనిషి అని ఆయన కొనియాడారు నిజం నవాబులు మెడలు ఉంచి సర్కార్ని భారత దేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కవి కిరణ్ అంజనేయులు అశోక్ శివ తరుణ్ రెడ్డి రవి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 31.

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో శనివారం నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బీసీ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల, హాస్టల్‌లో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కళాశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం స్టూడెంట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హాస్టల్‌లో బీసీ విద్యార్థినుల సంఖ్య అధికంగా ఉన్నందున, దానిని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందించి సంబంధిత శాఖకు పంపించనున్నట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థినులతో కమిటీ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కళాశాల అధ్యాపకులు విద్యార్థినుల బాధ్యత తీసుకొని వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థినులు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు అండగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమపై

పెట్టుకున్న ఆశలను నెరవేర్చేలా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ వరప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో అధిక ధరల దందా.. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త

మంథని, అక్టోబర్ 31: వుదయం ప్రతినిధి

మంథని పట్టణంలో కిరాణా దుకాణాలు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఇష్టారాజ్యంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని, అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త నాయిని సంతోష్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయన కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ మంథని పట్టణంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి భారంగా మారాయన్నారు. గ్యాస్ ధరలు పెరిగాయనే సాకుతో గత ఏడాది పెంచిన టిఫిన్, భోజనం ధరలు గ్యాస్ ధరలు తగ్గినా ఇప్పటివరకు తగ్గించలేదన్నారు. హోటళ్లలో ఒక ప్లేట్ ఇడ్లీ, దోశ ధరలు అమాంతం పెంచేశారని, క్వాలిటీ మాత్రం దిగజారిందని ఆరోపించారు. అలాగే కిరాణా దుకాణాల్లో బియ్యం, నూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులను ఎమ్మార్పీ కంటే

అధిక ధరలకు విక్రయిస్తున్నారని, బిల్లులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆహార, పౌర సరఫరాల శాఖ, తూనికలు, కొలతల శాఖ అధికారులు మంథని పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మేవారిపై, రేటు లిస్టు ప్రదర్శించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు నాయిని సంతోష్ తెలిపారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసరాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఉప్పరపెల్లి మాజీ సర్పంచ్ చింతకింది అశోక్ ప్రజాప్రస్థానం

చింతకింది అశోక్ పోరాటం, ప్రజాసేవకు చిరునామా!

చెన్నారావుపేట అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి)

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి మాజీ కాంగ్రెస్ సర్పంచ్‌గా పనిచేసిన చింతకింది అశోక్ రాజకీయ ప్రస్థానం ఎన్నో దశాబ్దాల రాజకీయ చరిత్ర, పోరాటాలు, ప్రజాసేవతో ముడిపడి ఉంది. ఒకప్పుడు ఉప్పరపల్లి గ్రామం మహబూబాబాద్ నియోజకవర్గం అయినప్పటికీ, నర్సంపేటతో ఆ ప్రాంతానికి దశాబ్దాలుగా రాజకీయ సంబంధాలు ఉండేవి. 2004 తర్వాత ఉప్పరపెల్లి నర్సంపేట నియోజకవర్గంలోకి వచ్చింది.1970వ దశకం నుంచే ఆ ప్రాంతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య రాజకీయ విభేదాలు,ఘర్షణలు కొనసాగుతూ వచ్చాయి.ఆ రాజకీయ నేపథ్యానికి చెందిన చింతకింది కుటుంబం ఎన్నో విషాదాలను కూడా ఎదుర్కొంది. 1980వ దశకంలో అశోక్ అన్నయ్య చింతకింది వీరమల్లు సర్పంచ్‌గా ఉన్న సమయంలో జరిగిన రాజకీయ ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయారు.ఆ సమయంలో అశోక్ వరంగల్‌లోని సికెఎం కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు.అన్నయ్యను కోల్పోయిన ఆ విషాదం ఆయన జీవితంపై చెరగని ముద్ర వేసింది.ఆ కుటుంబ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అశోక్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్‌తో అనేక సందర్భాల్లో తీవ్ర రాజకీయ ఘర్షణలు ఎదురయ్యాయి.తన కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా ముందుండి నిలబడేవారు.కార్యకర్తలను కాపాడుకోవడానికి ఎన్నో ఒత్తిళ్లు ఎదుర్కొన్నారు.అనేక కేసులు ఎదుర్కొని, జైలు జీవితం కూడా అనుభవించారు.అదే సమయంలో పీపుల్స్ వార్ ప్రభావం ఉన్న కాలంలో కూడా అనేక ఇబ్బందులు,ఒత్తిళ్లు ఎదుర్కొన్నారు.ప్రాణహాని భయాలు,బెదిరింపులు ఉన్నప్పటికీ ప్రజలకు,కార్యకర్తలకు దూరం కాలేదు.అశోక్ కి అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి.రామసహాయం సురేందర్ రెడ్డి,గోపు రాజవర్ధన్ రెడ్డి, జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి, భరత్ చంద్ర రెడ్డి, కొండా మురళి వంటి నాయకులతో ఆయనకు మంచి అనుబంధం ఉండేది.అదే విధంగా దివంగత

నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డితో కూడా సన్నిహిత సంబంధం ఉండేది.ఈ రాజకీయ పరిచయాలను గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకున్నారు.అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర మంత్రులను గ్రామానికి తీసుకువచ్చి ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.సర్పంచ్‌గా ఉన్న సమయంలో రోడ్ల మరమ్మతులు, గ్రామ అంతర్గత రోడ్లు,మంచి నీటి కోసం బావులు,వాటర్ ట్యాంక్,విద్యుత్ లైన్లు,పశువుల ఆసుపత్రి,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.విద్య, వైద్యం రంగాల్లో గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కోసం కృషి చేయడంతో పాటు,చెరువుల అభివృద్ధి,నీటి వనరుల పరిరక్షణ,చెక్‌డ్యామ్‌ల నిర్మాణం ద్వారా వ్యవసాయానికి, రైతులకు నీటి వసతి మెరుగుపడేలా కృషి చేశారు. రైతుల సమస్యలపై దృష్టి పెట్టి వ్యవసాయ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు.అలాగే జీడిగడ్డ తండా,సావుల్లా తండాల్లో రోడ్ల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం కోసం కూడా కృషి చేశారు.ఇన్ని రాజకీయ పోరాటాలు, కష్టాలు ఎదురైనా చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరితో నవ్వుతూ, ఆప్యాయంగా మాట్లాడుతూ, తన చుట్టూ ఉన్నవారిని నవ్విస్తూ ఉండటం అశోక్ ప్రత్యేకత.అన్నయ్యను కోల్పోయిన విషాదం నుంచి రాజకీయ పోరాటం వరకు కార్యకర్తల కోసం కేసులు, జైలు జీవితం నుంచి గ్రామ అభివృద్ధి వరకు...ప్రజల కోసం పనిచేసిన సర్పంచ్‌గా, రైతుల కోసం ఆలోచించిన ప్రజా ప్రతినిధిగా, కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడిగా అశోక్ జీవిత ప్రస్థానం సాగింది. ఈమధ్య కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అశోక్ దూరమవడం ఉప్పరపల్లి గ్రామానికి, తండాలకు, ఆయన కుటుంబానికి, స్నేహితులకు, కార్యకర్తలకు తీరని లోటు.ఆయన చేసిన సేవలు, ఎదుర్కొన్న పోరాటాలు, ప్రజలతో ఆయనకున్న అనుబంధం ఎప్పటికీ గుర్తుండిపోతాయి.చింతకింది అశోక్ కి ఘన నివాళి అర్పించిన ఉప్పరపల్లి గ్రామ ప్రజలు ,పలువురు రాజకీయ ఉద్దండులు, బంధుమిత్రులు, స్నేహితులు.

విద్యుదాఘాతంతో స్కూల్ అటెండర్ మృతి

ఇంటి వద్ద విద్యుత్ షాక్..

రాయపర్తి (వుదయం ప్రతినిధి):

విద్యుత్ షాక్ ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ప్రభుత్వ పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ అటెండర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన రాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన ముద్రబోయిన వీరభద్రయ్య (56), తండ్రి పిచ్చయ్య, గత 20 సంవత్సరాలుగా తిర్మలాయపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.మృతుడి కుమారుడు ముద్రబోయిన వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 31వ తేదీ ఉదయం 7:30 గంటల సమయంలో ఇంటి వద్ద నీళ్లు రాకపోవడంతో ఒక హెచ్‌పీ విద్యుత్ మోటార్‌కు ప్లగ్ పెట్టి వచ్చాడు. రాత్రి వర్షం పడటంతో చెట్టు పక్కన ఉన్న విద్యుత్ వైరు, బట్టలు ఆరబెట్టేందుకు ఏర్పాటు చేసిన ఇనుప తీగకు విద్యుత్ ప్రసరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ తీగను పట్టుకోగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వీరభద్రయ్య కిందపడిపోయాడు.బయట ఉన్న కోడలు గమనించి గట్టిగా కేకలు వేయడంతో ఇంట్లో ఉన్న భార్య, కుమారుడు వెంటనే బయటకు వచ్చి చూడగా వీరభద్రయ్య విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు సీపీఆర్ చేసి, స్నేహితుడి కారులో కుమారుడు వెంకటేష్, మామ దొంతరబోయిన యాదగిరి కలిసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గత రెండు దశాబ్దాలుగా పాఠశాలలో సేవలందించిన వీరభద్రయ్య ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దాసరి మనోహర్ రెడ్డికి అపూర్వ స్వాగతం

అమెరికా పర్యటన ముగించుకుని పెద్దపల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి)

అమెరికా పర్యటన ముగించుకుని శనివారం పెద్దపల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి మనోహర్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి బస్టాండ్‌కు చేరుకున్న దాసరి మనోహర్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం దాసరి మనోహర్ రెడ్డి కూడలి వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమెరికా పర్యటన ముగించుకుని పెద్దపల్లికి వచ్చిన తమ నాయకుడికి ఘన స్వాగతం పలికేందుకు

బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బస్టాండ్ పరిసరాల్లో సందడి నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దాసరి మనోహర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు ప్రతీక ఉక్కు మనిషి సర్దార్ పటేల్

వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి కస్తూరి.రాజన్న

ధర్మపురి అక్టోబర్31(వుదయం ప్రతినిధి):

భారత ప్రథమ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వీహెచ్‌పీ నాయకులు ఘన నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి కస్తూరి. రాజన్న మాట్లాడుతూ 565 సంస్థానాల ను భారత యూనియన్‌లో విలీనం చేసి,ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణను రజాకార్ల విముక్తం చేసిన ఉక్కుమనిషి పటేల్ సేవలు చిరస్మరణీయమ న్నారు.ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ ఆయన చలువేనని, ప్రతి ఒక్కరూ దేశ సమైక్యత,ఐక్యత ను కాపాడాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో అల్లం. దుర్గాప్రసాద్,వెలగందుల.రవి, చిపిరుశెట్టి దేవేందర్, కాసెట్టి హరీష్, ఆసం సురేష్,నలమసు.

వైకుంఠం,ఓగేటి అంజన్న,ఓడ్నా ల.మల్లేశం,రంగు శ్రీధర్, చిర్ర. రత్నాకర్,పల్లెర.సురేందర్, కొత్త పల్లి కిషన్,కొంపల్లి ప్రసాద్,అం బటి లక్ష్మణ్,ఓడ్నాల.హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం.. ఎస్ఐఆర్‌పై ప్రజల్లో అవగాహన!

ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొడుతూ క్షేత్రస్థాయిలో బీజేపీ

రాయపర్తి (వుదయం ప్రతినిధి):

ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంతో పాటు, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై నెలకొన్న అపోహలను తొలగించేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ నాయకత్వంలో చేపట్టిన 'ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం – అరాచకవాదాన్ని అంతం చేద్దాం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలువురు ప్రభావశీల వ్యక్తులను కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగబద్ధ సంస్థ అని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, విశ్వసనీయంగా

సాగేందుకు ఓటరు జాబితా సవరణ కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవణ్, బీజేపీ జిల్లా నాయకుడు రావుల అనిల్, బీజేవైఎం జిల్లా నాయకుడు రాపాక ప్రశాంత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారే అశోక్, యువ మోర్చా నాయకులు బండారి దినేష్, చందు, సిద్ధూ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రాజమౌళి వైద్య సేవలు అభినందనీయం

డీఎంహెచ్ఓ డాక్టర్ రాజా రెడ్డి

వరంగల్, అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి) :

గిరిజన ప్రాంతాల్లో వైద్యుడిగా సుదీర్ఘ కాలం సేవలందించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించిన డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిప్యూటీ డీఎంహెచ్ఓ) డాక్టర్ రాగుల రాజమౌళి సేవలు అభినందనీయమని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి కొనియాడారు. శనివారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యోగ విరమణ పొందిన డాక్టర్ రాగుల రాజమౌళి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎంహెచ్ఓ డాక్టర్ రాజా రెడ్డి, డాక్టర్ రాజమౌళిని పొన్నాడ, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజా రెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసిన డాక్టర్ రాజమౌళి సేవలు నిరంతరం గుర్తుండిపోతాయని అన్నారు. తల్లిదండ్రులను గౌరవించి, ఉద్యోగ బాధ్యతలను నిష్ఠతో నిర్వర్తించే వారికి సమాజంలో నిరంతరం గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది డాక్టర్ రాజమౌళితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సాజిదా, డాక్టర్ ఇక్తిదార్ అహ్మద్, డాక్టర్ రవీందర్, డాక్టర్ మానస, అధికారులు సదానందం, సుదర్శన్ గౌడ్, దేవిసింగ్, ఎస్.ఓ. ప్రసన్న కుమార్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, వైద్యారోగ్య శాఖ సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జైనాలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

ధర్మపురి,అక్టోబర్31 (వు దయం ప్రతినిధి):

మండలంలోని జైన గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినోత్స వాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గడ్డి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి,ఆర్.ఐ. భాస్కర్ రావు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్య దర్శి పారేపల్లి రాజమల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం ఐక్యంగా పోరాడాలని సూచించారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షు డు అరికిల్ల సతీష్ మాట్లాడుతూ

ఎస్సీ, ఎస్టీలపై జరిగే అన్యాయాలను అరిక ట్టేందుకు చట్టాలపై అవగాహన అవసర మన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి,కట్ట భువనేశ్వర్,కట్ట లక్ష్మణ్, జీపీఓ రవి బాబు,గ్రామస్థులు తదిత రులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 31.

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో శనివారం నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బీసీ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల, హాస్టల్‌లో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కళాశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం స్టూడెంట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హాస్టల్‌లో బీసీ విద్యార్థినుల సంఖ్య అధికంగా ఉన్నందున, దానిని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందించి సంబంధిత శాఖకు పంపించనున్నట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థినులతో కమిటీ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతో

పాటు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థినుల బాధ్యత తీసుకొని వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థినులు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు అండగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చేలా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ వరప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల భార్యలకు తక్షణ పెన్షన్ విధానం హర్షణీయం

- 37,381 మంది గీత కార్మికులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి
- మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 31.

గీత కార్మికుడు మరణిస్తే ఆయన భార్యకు తక్షణమే పెన్షన్ అందించే విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. శనివారం వరంగల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీత కార్మికుడు మరణించిన అనంతరం ఆయన భార్య పెన్షన్ కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన విధానాన్ని తొలగించాలని గత కొన్నేళ్లుగా వివిధ గౌడ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయని తెలిపారు. గౌడ సంఘాల విజ్ఞప్తులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తక్షణ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడం పట్ల మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 37,381 మంది గీత కార్మికులకు ఎలాంటి షరతులు విధించకుండా తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికుడు మరణించినప్పుడు ఆయన భార్యకు పెన్షన్ కొనసాగించేం

దుకు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోటకూరి రాందాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లాల సదానందం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి గడ్డమీది అశ్విన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రడం శ్రీనివాస్ గౌడ్, హనుమకొండ పట్టణ గౌరవ అధ్యక్షుడు జూలూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణే మన ప్రథమ కర్తవ్యం..

- విద్యార్థులకు భద్రతా భరోసానిస్తున్న 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'
- పర్వతగిరిలో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు
- హాజరైన వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ

పర్వతగిరి , అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి):

"పిల్లలు ఎలాంటి వేధింపులకు గురికాకుండా, భయంలేని సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి" అని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ వి.బి. నిర్మల గీతాంబ పిలుపునిచ్చారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన ప్రచారంలో భాగంగా.. వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ అధ్యక్షతన పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "సురక్షిత్ బచ్పన్ అభియాన్" కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), మోడల్ స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ మాట్లాడుతూ.. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, దాడులు, బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం ప్రతి విద్యార్థికి తన హక్కులపై అవగాహన కల్పించడం, బాలలపై జరిగే నేరాలను ముందుగానే గుర్తించడం, వాటిని నివారించడం అని పేర్కొన్నారు.ఇదే కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

కందుకూరి పూజ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా పాఠశాల స్థాయిలో పిల్లలను రక్షించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం-2012 గురించి వివరిస్తూ, 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ చట్టం కల్పించే రక్షణలు, బాధితులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందే ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు నిశితంగా గమనిస్తూ, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని అందించాలని కోరారు.

అనంతరం పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. బాలలపై నేరాలను అరికట్టడానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని,బాల్యవివాహాలు లేదా అసాధారణ విషయాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీమ్ ఎస్సై రామారావు విద్యార్థినులు, బాలికల భద్రత కోసం షీ టీమ్ అందిస్తున్న సేవలను వివరిస్తూ, ఈవ్‌టీజింగ్ లేదా వేధింపుల బారిన పడితే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపులు, అపరిచిత లింకులు, ఓటీపీ ఫ్రాడ్స్ పట్ల సోషల్ మీడియాను అత్యంత జాగ్రత్తగా ఉపయోగించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ సభ్యులు ఆర్. సురేష్, పి. శ్రీనివాస రావు, ఆర్. రజినీ, అలాగే వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి!

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడిపై రైతులకు అవగాహన

రాయపర్తి అక్టోబర్ 31 (వుదయం ప్రతినిధి):

మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి సీజన్‌లో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించేలా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, యాసంగి సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు ప్రాముఖ్యతపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోందని, భవిష్యత్తులో సాగునీటి కొరత తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాలని సూచించారు.కాలానుగుణంగా సాగు విధానాలను మార్చుకుంటూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఏఈఓ గీత మాట్లాడుతూ.. యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా నీటి లభ్యతను బట్టి కంది, పెసర, మినుము వంటి పప్పుదినుసులు, వేరుశనగ వంటి నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల పంటలను సాగు చేయాలని రైతులకు వివరించారు.ఆరుతడి పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు సాగు ఖర్చులను నియంత్రించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని, రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎండీ అస్మా, జీపీఓ విజేందర్, వార్డు సభ్యులు మహంకాళి రామా ఎల్లయ్య, భీమని రమేష్, దొమ్మటి లలిత రమేష్ తదితరులు పాల్గొన్నారు.